Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 88 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.


# జిఎస్టీ సంస్కరణలు స్వాగతీస్తూ అసెంబ్లీ తీర్మానం

**జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు**

**140 కోట్ల మందికి మేలు జరుగుతుంది**

**ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**



**అమరావతి:** జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానంచేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయంగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-క్లై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు.



## మార్షల్స్ తీరు సరికాదు

**హడావిడి వ్యవహారాలపై లోకేశ్ ఆగ్రహం**

అమరావతి: ఏపీ అసెంబ్లీ లాబీల్లో మార్షల్స్ అతిప్రవర్తనపై ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాంబర్ నుంచి మంత్రి లోకేష్ బయటకు వస్తున్న సమయంలో.. లాబీల్లో ఇతరులను తప్పుకోండి అంటూ మార్షల్స్ హడావుడి చేశారు. సభ్యుల వ్యవహారాల్లో మీకేం పని అంటూ మంత్రి లోకేష్ ప్రశ్నించారు. ఇంకా తాడేపల్లి ప్యాలెస్ పాలనలో ఉన్నామనుకుంటు న్నారా అంటూ చురకలు అంటించారు. బయటి వ్యక్తులు లోపలకు రాకుండా చూసుకోవాలి కానీ.. ఎమ్మెల్యేల వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని మార్షల్స్‌కు లోకేష్ హితవు పలికారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఏపీ అసెంబ్లీ, పది గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీకి వచ్చే ముందు వెంకటపాలెంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీ-డీపీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. కార్మిక, పరిశ్రమలు, మోటార్ వాహనాలు, ఎస్టీలకు సంబంధించి అసెంబ్లీలో 8 చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం. అసెంబ్లీలో చర్చించేందుకు 22 అంశాలను సిద్ధం చేసింది ఏపీ ప్రభుత్వం.



2లో..

### నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

**పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ**



2లో..

### సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

**రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి**

**అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం**

**రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు**




## యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

**మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు**

**గందరగోళం మధ్య పది నిముషాలు వాయిదా**

అమరావతి: ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు- ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టు-బాటు- ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తము రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టు-బాటు- ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టు-బాటు- ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీ-డీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. కాగా.. బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ కావలి గ్రీష్మా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.





2లో..

## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

**ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు**

**ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం**

**కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**ద్వారా రాహుల్ వివరణ**

ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్లుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు.



2లో..

## రాగల మూడురోజులు భారీ వర్షాలు

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**మరోమారు నగరంలో భారీ వర్షం లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు**

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన



ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె
కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వడం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

నల్లగొండ: తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు.

అనంతరం మిడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి?ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళ్తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

న్యూఢిల్లీ: ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ

దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు.

## అనేక గ్రామాల్లో తొలగని బురద

### సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

### సవాల్‌గా మారిన పారిశుధ్య నిర్వహణ

ఏలూరు: ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవలి వర్షాలు వరదల కారణంగా పలుప్రాంతాలు కంపు కొడుతున్నాయి. అనేక లంకగ్రామాలు, విలీన మండలాల
గ్రామాలు ఇంకా బురదలోనే ఉన్నాయి.ప్రజలు దీంతో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నారు.
మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలు తున్న విషయం సుస్పష్టం. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశు ధ్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న
పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

## విమాన రెక్కల్లో ఇరుక్కు పోయిన పక్షి చాకచక్యంగా కిందకు దింపిన పైలట్

విశాఖపట్నం: ఈ మధ్యకాలంలో పలు విమానాలు పెను ప్రమాదాల నుంచి త్రుటిలో తప్పించుకుంటున్నాయి. తాజాగా ఎయిరిండియాకు చెందిన ఎక్స్‌ప్రెస్ విమానం పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. విశాఖ నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు విమానం హైదరాబాద్‌కు బయలు దేరింది. టేకాఫ్ అయిన కొంత సమయానికే విమాన రెక్కలలో ఓ పక్షి ఇరుక్కుపోయింది. పక్షి ఇరుక్కోవడంతో విమాన ఇంజిన్ ఫ్యాన్ రెక్కలు దెబ్బ తిన్నాయి. ఇది గమనించిన పైలట్ చాకచక్యంగా విమానాన్ని వెనక్కి తీసుకొచ్చి ల్యాండ్ చేశారు. దీంతో విమానం పెను ప్రమాదం తప్పింది. ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 103 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులకు ఎయిరిండియా యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి గమ్యస్థానానికి చేరుస్తుంది.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

### యూరియా సరఫరాలో నిర్లక్ష్యం

### కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి



ఆదిలాబాద్: యూరియా విషయంలో స్పష్టత లేని కేంద్రం, రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహించిందని మాజీకేంద్రమంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాష్ట్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు, మంత్రులు అనవసరంగా నోరు పారేసుకోవడం సరికాదన్నారు. ఇకపోతే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపైన, హామీలపైన స్పష్టత ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. యూరియాపై ఎందుకు స్పష్టత ఇవ్వరని అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహార కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగు
తోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్న నేతలు ఈ నేలకు ఏంచేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. అనేక విషయాల్లో కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు చాలా రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

## శాంతియుత వాతావరణంలో దసరా ఉత్సవాలు




### పీస్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పిలుపు

**విజయవాడ:** పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ-సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకుంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయిచేయి కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ- స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ట నిఘా ఉంటు-ందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటు-ందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీ-వీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు
తీసుకుంటు-న్నామని వివరించారు. విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే మున్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.

# 17 మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్వహించాలి

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం దుర్మార్గం

## కార్పొరేట్ కు ఊడిగం చేస్తున్న కూటమి ప్రభుత్వం.

### జి.రంగన్న సిపిఐ పట్టణ కార్యదర్శి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న 17 వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కేటాయించకుండా ప్రభుత్వమే ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)పట్టణ కార్యదర్శి జి రంగన్న కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పిపిపి లో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి చంద్రబాబు సర్కారు రంగం సిద్ధం చేసిందని గత ప్రభుత్వం హయాంలో 8480 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందేనని వీటిలో పది కళాశాలలను రెండు దశల్లో పి పిపి లో ప్రైవేటుకు అప్పజెప్పాలని బాబు సర్కారు నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు ఈ నేపథ్యంలో తొలిదశలో పులివెందు, మార్కాపురం మదనపల్లె ఆదోని కళాశాలలకు వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఏపీఎంఎస్ ఐడీసీ టెండర్లు పిలవడం విరమించుకోవాలని వారు అన్నారు అదేవిధంగా పులివెందుల వైద్య కళాశాలను 47.58 ఎకరాల్లో 586 కోట్లతో గత ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది వైద్య కళాశాల బోధనాస్పత్రి నిర్మాణం కూడా గత ప్రభుత్వంలోనే పూర్తయింది సార్వత్రిక ఎన్నికలకు ముందే సీఎం హోదాలో కళాశాల బోధన ఆసుపత్రిని కూడా గత ప్రభుత్వం ప్రారంభించింది 50 ఎంబిబిఎస్ సీట్లతో గత విద్యా సంవత్సరంలోనే పులివెందుల కళాశాలల అక్కడమిక్ కార్యకలాపాలు ప్రారంభానికి ఎన్ ఎం సి అనుమతులు కూడా ఇచ్చింది అయితే కళాశాల మేం నిర్వహించలేమని కూటమి ప్రభుత్వం అనడం సిగ్గుచేటు అని అయితే ప్రైవేటు వ్యక్తులకు ఊడిగం చేయడం కోసమే కుట్రపూరితంగా మేము నిర్వహించలేమని లేఖ రాయడం రద్దు చేయడానికి అనుమతులు చేయడం సరికాదని అయితే మెడికల్ కళాశాలలో గత ప్రభుత్వం మొదలుపెట్టిన వాటిని పూర్తిచేసి విద్యార్థులకు వైద్య విద్యను అందించాల్సింది పోనిచ్చి మేము నిర్వహించలేము అని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటని వారన్నారు ఏదైతే రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయడం విరమించుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన తోపాటు ఉద్యమాల్ని కొనసాగించాల్సి వస్తుందని వారన్నారు కూటమి ప్రభుత్వానికి పేద విద్యార్థుల పైన ఆలోచన ఉంటే వైద్య విద్యను దూరం చేయరని అలా కాకుండా ప్రైవేట్ పరం చేస్తే కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వానికి పతనం తప్పదని వారన్నారు అదేవిధంగా చంద్రబాబు సర్కారు పిలిచే టెండర్లలో పాల్గొంటే పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ద్రోహులుగా మిగిలిపోతారని వారు హెచ్చరిక చేశారు.

## ఘనంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జన్మదిన వేడుకలు

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచర్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,లఆధ్వర్యంలో కేకు కట్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో టిడిపి సీనియర్ నాయకులు భీమేశ్వర్ రెడ్డి,ఆధ్వర్యంలో రోగులకుబాలింతలకు,గర్భిణీలకు అన్నదానం ఏర్పాటు చేశారు.అలాగే సిమెంట్ నగర్ గ్రామంలోటిడిపి నాయకుడు రాజేష్,ఆధ్వర్యంలో పాణ్యం సిమెంట్ మోడల్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు భోజనాలు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల పాత్రికేయుల కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 18 గురువారం మండల అధ్యక్షుడిగా ఈ.పార్థసారథి గౌడు, ఉపాధ్యక్షుడిగా ఎం.ఎర్రన్న ప్రధాన కార్యదర్శిగా అలమద్దయ్య కోశాధికారిగా రాజులి నందవరం,సెప్టెంబర్ 17, నందవరం మండల పాత్రికేయుల కమిటీ అధ్యక్షులుగా పార్థ సారధి గౌడ్,ఉపాధ్యక్షులు ఎర్రన్న,ప్రధాన కార్యదర్శి అలమద్దయ్య, కోశాధికారిగా రాజు ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులు,సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో నందవరం మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.పాత్రికేయుల సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తామని తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా ఎండి నారాయణ,గౌరవ సలహాదారులుగా నరసప్ప,కార్యవర్గ సభ్యులు గా కాసీం,సోమన్న,ఉపేంద్ర రెడ్డి,నరసింహ రెడ్డి,ఈరన్న,రుక్మాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలపై మీడియా సమావేశం.

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 18**



తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గారు, తిరుపతి జిల్లా ఎస్పి శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ గారు, టీటీడీ %జఎడూా% శ్రీ మురళీకృష్ణ ఐపీస్ గారు, మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, భక్తుల భద్రత, సౌకర్యం కోసం సమగ్ర ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్లలో క్రమశిక్షణ, అత్యవసర వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పారు.అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయబడుతుందని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పరిస్థితిని గమనిస్తామని ఎస్పీ గారు వివరించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, టిటిడి మరియు ఇతర విభాగాలతో సమన్వయంగా పోలీసులు పనిచేస్తారని ఆయన స్పష్టం చేశారు. ప్రవేటు, సొంత వాహనాల్లో కంటే అర్టీసీ బస్సుల్లో భక్తులు తిరుమలకు రావాలని విజ్ఞప్తి. చేసారు.టీటీడీ %జఎడూా% శ్రీ మురళీకృష్ణ ఐపీస్., గారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవల్లో1,500 మంది విజిలెన్స్ సిబ్బంది బ్రహ్మోత్సవాల విధుల్లో పాల్గొంటున్నారనివిజిలెన్స్ తో పాటు అనుబంధ విభాగాలైన ఆక్టోపస్, ఎన్డీ.ఆర్.ఎఫ్ బలగాలు నిరంతరం భక్తుల భద్రతను పర్యవేక్షిస్తారని, నిఘా వ్యవస్థలో ఎలాంటి లోపం లేకుండా పనిచేస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్నిరకాల

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసాం.
4 వేల మంది పోలీసులతో బ్రహ్మోత్సవాలకు భద్రత.
4 వేల సిసి కెమరాలతో నిరంతరం నిఘా.
ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ.
ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు పోలీసు శాఖ కృషి చేస్తుంది.
గరుడ సేవ రద్దీని దృష్టిలో ఉంచుకొని పగడ్బందీగా ఏర్పాట్లు.
తిరుమలతో పాటు తిరుపతిలో పార్కింగ్ స్థలాలు పెంపు.
తిరుపతిలో ఐదు ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసాం.
ఆ పార్కింగ్ స్థలాల నుండి ఆర్టీసీ ద్వారా తిరుమలకు భక్తులకు రవాణా సౌకర్యం.
తిరుపతి జిల్లా ఎస్పి శ్రీ ఏల్ సుబ్బారాయుడు ఐపీస్.,

సదుపాయాలు కల్పిస్తుందని, తిరుమల తిరుపతిలో ఎక్కడెక్కడ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నాయి...వాటికి డైరెక్షన్ తెలియపరిచే వీడియో విడుదల చేస్తామన్నారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లోకి వచ్చే భక్తులు పాదరక్షలు, లగేజీ తీసుకురావద్దని మనవి చేసారు. స్వామివారి వాహనసేవపై చిల్లర నాణేలు విసరడం నిషేధమని భక్తులు టీటీడీ, పోలీసులు సూచనలు పాటించి.... బ్రహ్మోత్సవాలు సక్సెస్ కు సహకరించాలని కోరుతున్నాంమన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు పరిపాలన, శ్రీ రవిమనోహర చారి శాంతిభద్రత, శ్రీ రామకృష్ణ తిరుమల, శ్రీ కులశేఖర్ మరియు పోలీస్ అధికారులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# దసరా ముందస్తు పారిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 18:**

నందికొట్కూరు పట్టణంలో దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా ముందస్తు పారిశుభ్రత పనులపై మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ పారిశుద్ధ సిబ్బందితో గురువారం పట్టణంలో ప్రధాన రహదారుల వెంట పిచ్చి మొక్కలను మరియు చెత్తాచెదాన్ని తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పారిశుభ్రత కార్మికులు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ ద్వారా పారిశుభ్రతకు పెద్దపీట వేసిందని అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంట షాపింగ్ లో ఎదుట పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత కచ్చితంగా పాటించాలన్నారు. రానున్న దసరా పండుగ పర్వదిన సందర్భంగా పట్టణంలోని ఇళ్ల ఎదుట విచ్చలవిడిగా చెత్త పెదారాన్ని విచ్చలవిడిగా చల్లకుండా మున్సిపాలిటీ సిబ్బంది ఇవ్వగలరని పట్టణ ప్రజలకు తెలియజేశారు.




# వి ర్ ఏ సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ఏఐసీసీ. టు. యు. కార్మిక సంఘం. డిమాండ్.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 18 :**




గురువారం గ్రామ సేవకుల సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయం ముందు వారి సమస్యల పరిష్కారం కొరకు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం . నందికొట్కూరు మండల అధ్యక్షులు. మహేష్. కార్యదర్శి శివన్న. అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. వీఆర్ఏలకు పే ఆఫ్ స్కేల్ అమలు చేయాలని అర్హులైన వీఆర్ఏ.లకు .వీఆర్వో . అటెండరు. వాచ్మెన్ . డ్రైవర్లుగా. 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి పదోన్నతులు కల్పించాలని నామిని వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని వి ఆర్ ఏలపైన రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలని వీఆర్ఏలకు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు వాటిని పరిష్కరించకపోతే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబషన్ జిల్లా నాయకులు. మేకల శేఖర్ నందికొట్కూరు మండల కార్యదర్శి కె. సామన్న రైతు సంఘం తాలూకా అధ్యక్షులు చెరకు చెర్ల గాబ్రెల్. గ్రామ రెవెన్యూ సహాయకులు. సుధాకర్ బి పవన్ రమణ మాధవి లక్ష్మమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి.

# మున్సిపల్ కాంటాక్ట్ వర్కర్స్ కు 12వ పి.ఆర్.సి వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 18 గురువారం కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వ వివక్షత చూపిస్తే ఆందోళన ఉధృతం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాకు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కే ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు జే నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయటంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు గత ప్రభుత్వంలో 17 రోజులు సమ్మె ఒప్పందాలను ప్రస్తుత ప్రభుత్వం జీవోలు విడుదల చేయడం లేదని అలాగే మరణించిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించడంలో ప్రభుత్వము అధికారులు మానవత్వ పద్ధతిలో అమలు చేయకుండా ఆ కుటుంబాలను రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తపరిచారు గ్రాచుటీ పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదని రెండవ శనివారం సెలవు ఇవ్వడం లేదని పని భారం పెంచారని తదితర సమస్యలపై ఆందోళన చేస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం స్పందన లేదని మున్సిపల్ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం వివక్షత చూపించడం సరైనది కాదని అన్నారు భవిష్యత్తులో మున్సిపల్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల మాదిరిగా 12వ పిఆర్సి రెగ్యులర్ వాళ్ళకి కాంటాక్ట్ కార్మికులకు వర్తింప చేయాలని అదే మాదిరిగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ ను డిఏలను విడుదల చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో శాసనసభ్యులు హామీ మేరకు 13 మంది చనిపోయిన కార్మిక కుటుంబాలను ఉపాధి చూపించాలని కమిషనర్ ఇచ్చిన హామీలైన ఐడెంటి కార్డులు జాయినింగ్ లెటర్స్ తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ల పత్రం మున్సిపల్ కమిషనర్ శ్రీ గంగిరెడ్డి గారికి ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి నాయకులు ఏ సురేష్ బి బి రాజు మున్సిపల్ యూనియన్ నాయకులు కే కాజా బి కేసన్న పల్లవి రాజు కే సల్మాన్ వీరేష్ తిక్కయ్య గోరు భాష రామంజిని యు లక్ష్మన్న డి కేశన్న మునీంద్ర బి సల్మాన్ తదితరులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు నియోజకవర్గ రెడ్డి సామాజికవర్గం తరపున ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి గారికి కృతజ్ఞతాభివందనాలు..



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 18 గురువారం**

2024 ఎన్నికల కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలు అన్ని కులాలకు సంబంధించిన కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా రెడ్డి సామాజికవర్గంలో కూడా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి.వి. జయనాగేశ్వర రెడ్డి అసెంబ్లీలో తొలి రోజు అద్భుతమైన ప్రసంగం ఇవ్వడం అభినందనీయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... రెడ్డి సామాజికవర్గానికి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబాలకు కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించాలని తగిన గౌరవం, న్యాయం దక్కేలా, వారికి కావలసిన నిధులు సమృద్ధిగా ఇవ్వాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో కోరడం సంతోషకరమన్నారు.
ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి నామకరణంతో పాటు యోగివేమన జయంతిని అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని అసెంబ్లీలో తన గళాన్ని ఎమ్మెల్యే బివి బలంగా వినిపించారన్నారు. పేద ప్రజల కోసం ఇంత గొప్పగా మాట్లాడినందుకు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయనాగేశ్వర రెడ్డి గారికి మరియు కూటమి ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబునాయుడు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ నారాయణరెడ్డి , జోహారపురం తిప్పారెడ్డి , హాలహర్వి జగన్నాథ్ రెడ్డి, రాయచోటి రామకృష్ణ రెడ్డి , చిన్నకొత్తలి సత్యరెడ్డి , గురజాల రాజేశ్వర్ రెడ్డి , నందవరం వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్ఓ శాంతి కళ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 18**



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా వైద్యాధికారి శాంతి కళ అన్నారు. గురువారం సి.బెళగల్ మండలంలోని పోలకల్ , సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా మలేరియా అధికారి నూకరాజు తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.బెళగల్ మండల వ్యాప్తంగా డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు అధికంగా ఉన్నాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం పోలకల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం పోలకల్ గ్రామంలోని ఆయుష్మాన్ కేంద్రం పరిధిలోని మంచినీటి ట్యాంకులోని నీటిని పరీక్షల నిమిత్తం కర్నూల్ ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం పట్ల వైద్య సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో ప్రజలు కాచి వడపోసిన నీటిని త్రాగాలని అన్నారు. అనంతరం సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ కొరత ఉందని డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి డిఎంహెచ్వో కు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి నూకరాజు, పోలకల్ ప్రాథమిక కేంద్రం వైద్యులు హనీష్, శ్రావణి, సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మిథున్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చలో మెడికల్ కాలేజ్ కి విద్యార్థులు,యువత తరలి రండి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 18 గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీన ( శుక్రవారం) ఆదోని దగ్గర ఉన్న చలో మెడికల్ కాలేజీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ,రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ బుట్టా ప్రతుల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో ఒక్కో వార్డు నుండి విద్యార్థులు,యువత,తప్పకుండా 5 మంది, మండలాలు,గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనదిగమనిక:- శుక్రవారం ఉదయం 9:00 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గరకు రావలెను ఎమ్మిగనూరు.




# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 18.**



నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిరక్షణ కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం ఉదయం కమిషనర్ ప్రారంభించారు. కార్మికులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మూడు థీమ్ లతో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం చెత్త పూడ్చడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తుంటారని, వారికి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో బి. పి, షుగర్, క్యాన్సర్, దంత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా ఎక్కువగా మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు పంపుతామని తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో కార్మికులు

అందరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అందరి ఆరోగ్య పరిస్థితులను రికార్డు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరాల్లో డి.ఎం.అండ్ హెచ్.ఓ. బాలకృష్ణ నాయక్, డి.పి.ఎం.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 18.**



విజయ నగరానికి చెందిన శ్రీ కృష్ణ హరీశ్ ఈశ్వర అనే భక్తుడు గురువారం టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 18**



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ కె.పి.చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు**

శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకోసం ఆలయంలో విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలకు సెప్టెంబరు 22న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవ కలశ స్థాపన, వాస్తుపూజ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న శ్రీ కామాక్షి దేవి, సెప్టెంబరు 24న శ్రీ ఆదిపరాశక్తి, సెప్టెంబరు 25న మావడి సేవ అలంకారం, సెప్టెంబరు 26న శ్రీ గాయత్రి అలంకారం, సెప్టెంబరు 27న బాల త్రిపుర సుందరి, సెప్టెంబరు 28న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, సెప్టెంబరు 29న శ్రీఅన్నపూర్ణాదేవి, సెప్టెంబరు 30న శ్రీ మహిషాసురమర్ధిని, అక్టోబరు 1న శ్రీ సరస్వతీ దేవి, అక్టోబరు 2న శ్రీ శివపార్వతుల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 2న చివరిరోజు శ్రీ అభయహస్త ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, దేవి భాగవతంపై పురాణ ప్రవచనం, లలితసహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపిని సాగనంపుదాం



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 18**

సి.బెళగల్ మండల కేంద్రంలో గురువారం సి.బెళగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకన్న ఆధ్వర్యంలో దొంగ ఓట్ల కు వ్యతిరేకంగా ప్రజా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనంత రత్నం మరియు కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా చైర్మన్ సాంబశివుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచేలా ప్రజల ఓట్లను దోచుకుని మూడోసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల కమిషన్ తో కలిసి 2024లో ఎన్నికల జాబితాలో లేని పేర్లను, ఎన్నికల జాబితాలో ఉన్నట్లు చూపించి, దొంగ ఓట్లకు పాల్పడి అధికారం చేపట్టిందని తెలిపారు. కావున ప్రజలందరూ ఆలోచన చేసి దొంగ ఓట్లతో అధికారం చేపట్టిన బిజెపిని గద్దె దించాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మన సంపదను అదాని, అంబానీ వంటి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. దేశంలో ఉన్నటువంటి పరిశ్రమల ప్రైవేటుపరం చేస్తున్నారని, కావున మోడీ ఘటావో దేశం కు బచావో అంటూ మనమందరం నినాదించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని దేశ అభివృద్ధికి సహకరించుకోవాలని తెలిపారు. అనంతరం దొంగ ఓట్లకు వ్యతిరేకంగా ప్రజా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు, లలితమ్మ, కిషోర్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ‘చోటే భాయ్’ని కాపాడుతున్న ‘బడే భాయ్’..



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగం ఘటన జరిగి 200 రోజులు దాటినా కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగురి మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. ఇంకా కుటుంబాలకు ఎలాంటి పరిహారం కూడా చెల్లించలేదంటూ ఎక్స్ వేదికగా నిలదీశారుకాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదంటు కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ బడే భాయ్ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్‌ని కాపాడుతున్నారంటూ దుయ్యబట్టారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున,

ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం.

ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తాం.

కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు మేము సమాధానాలు రాబడతాం” అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# జూబ్లీహిల్స్‌లో
## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష చేపట్టారు.
ఆదివారం(సెప్టెంబర్ 14వ తేదీ) జూబ్లీహిల్స్ ఎన్నికపై పలువురు కాంగ్రెస్ నేతలతో చర్చిస్తున్నారు. దీనికి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మంతరులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లతో సర్వే ఏజెన్సీల నుంచి పలువురు హాజరయ్యారు. ఈ నెలాఖరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్

వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు , అభ్యర్థి ఎంపిక పై మంత్రులతో సీఎం చర్చిస్తున్నారు. జూబ్లీహిల్స్ రేసులో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్‌లు పోటీలు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సీక్రెట్ సర్వే రిపోర్ట్‌ను సీఎంకు అందజేశారు పీసీసీ చీఫ్‌దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ‘ జూబ్లీహిల్స్

ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి.

# మరో పోరాటం తప్పదు..

హైదరాబాద్:రెండేళ్లుగా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తుకుంటున్నా రేవంత్ సర్కారు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరుబాట అంటూ పీడీఎస్‌యూ రూపొందించిన బిగ్ డిబేట్ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు అని నిలదీశారు.సోమవారం నుంచి నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్‌లు చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ‘అల్లరి చేయొద్దు’ అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినంత మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదని అన్నారు.



# ఆదోనిని జిల్లా కేంద్రంగా ఎందుకు చేయాలో
# కారణం చెప్పిన ఎమ్మెల్యే పార్థ సారథి



కర్నూలు: ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే పార్థసారథి ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఆయన తాజాగా ఆదోనిని ఎందుకు జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారో వివరించారు. ఆయన చెప్పిన కారణాలు వింటే అవును కదా..
అనిపించకమానదు. కర్నూలు ఆదోని ప్రాంతాల మధ్య భౌగోళికంగా ఉన్న తేడాలను వివరించారు. అలానే ఆదోనిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో ఉన్న ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని.. అలానే నాలుగు మండలాలు ఏర్పాటు చేయాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా ఆయన ఆదోనిని ఎందుకు జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలో వివరిస్తున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. ప్రస్తుతం జిల్లా కేంద్రంగా ఉన్న కర్నూలుకు అలానే ఆయన డిమాండ్ చేస్తున్న ఆదోని రెండు ప్రాంతాలకు మధ్య ఉన్న తేడాలను ఈ వీడియోలో వివరించారు. ఆయన చెప్పిన కారణం వింటే షాకవుతారు. ఈ వీడియోలో పార్థసారథి మాట్లాడుతూ.. ఆదోనిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎందుకు డిమాండ్ చేస్తున్నారో వివరించారు. కర్నూలు జిల్లా మ్యాప్‌ని చూపిస్తూ.. కర్నూలు జిల్లా కేంద్రం.. ఎక్కడో మూల చివర్లో ఉంది. ఈ చివరి ఉన్న తుగ్గలి, మద్దికేర, చిప్పగిరి, కౌతాలం వంటి ప్రాంతాల ప్రజలకు కలెక్టర్ కార్యాలయం, జిల్లా కేంద్రంలో ఏదైనా పని ఉంటే.. ఈ చివరి నుంచి జిల్లా కేంద్రమైన కర్నూలు వెళ్లాలంటే 3, 4 గంటల పాటు ప్రయాణం చేయాల్సి వస్తుంది అని చెప్పుకొచ్చారు. ఈ మండాలల నుంచి కర్నూలుకు100-150 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాలి అని చెప్పుకొచ్చారు.

జిల్లా అధికారులను కలవాలంటే.. జనాలు ఇంత దూరం ప్రయాణం చేయడం కరక్టేనా.. ఏ జిల్లాలో అయినా ఇలా ఉందా అని ఆయన ప్రశ్నించారు. భౌగోళికంగా ఇది సాధ్యం కాదు. ప్రజల వద్దకే పరిపాలన అన్నప్పుడు.. ఆదోనిని జిల్లా కేంద్రంగా పరిగణించాల్సి వస్తుంది. ఆదోనిని ఎందుకు జిల్లా కేంద్రంగా ఎందుకు ఏర్పాటు చేయాలో ఎమ్మెల్యే పార్థసారథి వివరించారు. ఆదోనిని తీసుకుంటే దానికి మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, మిగతా మండలాల నుంచి కేవలం 30 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంది. ఇక్కడకు రావడానికి కేవలం 30 నిమిషాల సమయం మాత్రమే పడుతుంది. అందుకే ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అలానే తాను కూడా ఇదే డిమాండ్ చేస్తున్నాను అన్నారు. ఆదోనిని జిల్లా కేంద్రంగా చేస్తే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి కాదని తాను నమ్ముతున్నాను అని చెప్పుకొచ్చారు. అలానే ఇది ఈప్రాంత ప్రజల సెంటిమెంట్ అని కూడా అన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని గట్టిగా డిమాండ్ చేయాలని ఎమ్మెల్యే పార్థసారథి పిలుపునిచ్చారు. అలానే ఇది తన ఒక్కడిది మాత్రమే కాదని.. ఈ ప్రాంత ప్రజల డిమాండ్ అని.. ఆదోనిని జిల్లా కేంద్రంగా చేస్తే తప్పా.. ఈ ప్రాంతం అభివృద్ధి జరగదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ప్రజలంతా ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేయాలని తెలిపారు.

# తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు..
## హాజరు కాని చంద్రబాబు




తిరుపతి: వేదికగాల జాతీయ మహిళా సాధికారత సదస్సు ప్రారంభమైంది. ఆదివారం నుంచి రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో ‘వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం’ అనే నినాదంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన రద్దయ్యింది. ఈ సదస్సులో చట్టసభల్లో మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నారు. పార్లమెంట్ మాత్రమే కాక దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సుమారు వంద మంది మహిళా ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో ఈ కార్యక్రమం మొదలయ్యింది. ‘వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం’ అనే నినాదంతో ఈ సదస్సును నిర్వహించబోతున్నారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. తిరుపతి నగరంలోని రాహుల్ కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు ఈ జాతీయ సదస్సు కొనసాగనుంది.

ఈ సదస్సుల్లో చట్టసభల్లో మహిళా ప్రజాప్రతినిధులకు ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లు, ఇబ్బందులు ఏంటి.. వాటిని అధిగమించడంలో మహిళా సాధికారత పాత్రపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, దగ్గుబాటి పురందేశ్వరి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సుకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంట్ కమిటీ (మహిళా సాధికారత) ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సు అనంతరం వారు చంద్రగిరి కోటను సందర్శించనున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. ఈ సదస్సులో పాల్గొనడం కోసం ఆయన నేడు తిరుపతి రావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో చంద్రబాబు తిరుపతి పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల చంద్రబాబు పర్యటన రద్దయినట్లు అధికారులు తెలిపారు. అమరావతి-తిరుపతి మధ్య ఆకాశంలో దట్టమైన మేఘాలు అలముకొని ఉండటంతో ఏవియేషన్ అధికారులు చంద్రబాబు పర్యటనకు క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో ఆయన పర్యటన రద్దయింది. దీంతో ఆయన తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత సదస్సులో పాల్గొనడం లేదు.

తమ ప్రభుత్వం మహిళా సాధికారత సాధించేందుకు అనేక స్కీములు తీసుకొచ్చిందని.. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. బేటీ బచావో-బేటీ పడావో, మహిళా సమ్మాన్ నిధి సహా అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పుకొచ్చారు. జాతీయ తొలి మహిళా సాధికారత సదస్సులో పురందేశ్వరి మాట్లాడుతూ.. అనేక మంది మహిళలు సామాజిక అడ్డంకులను అధిగమించి మరీ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. అలానే మహిళలు ఏళ్ల నుంచి విద్య, రాజకీయ, ఆర్థిక, సమానత్వం కోసం పోరాడుతున్నారని చెప్పుకొచ్చారు.

# ఏడాదిలో బందరు పోర్టు సిద్ధం




బందరు: పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది. వచ్చే సంవత్సరం నాటికి ఈ పోర్టు అందుబాటులోకి రానుందని తెలిపారు. 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసి.. కార్యకలాపాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు శనివారం నాడు మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో బందరు పోర్టు సిద్ధం అవుందని వెల్లడించారు. ఈపోర్టు ఏపీకి మాత్రమే కాక తెలంగాణ అవసరాలను కూడా తీరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మచిలీపట్నం పోర్టును రూ.5,500 కోట్లతో నిర్మిస్తున్నారు. దీనిలో మొత్తం 16 బెర్తులుండగా.. మొదటి దశలో 4 బెర్తులను అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికి అన్ని విభాగాల్లో.. సుమారు 47 శాతం వరకు పనులు జరిగాయని తెలిపారు. పోర్టు నిర్మాణం వచ్చే సంవత్సరం నాటికి పూర్తి కావాలంటే.. పనుల్లో మరింత వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించనుండంతో.. హైదరాబాద్ మార్గంతో పాటు పోర్టును కలిపేలా నేషనల్ హైవేలు, రైలు, రోడ్డు రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు.

అలానే గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ పనుల్లో సెప్టెంబర్ చివరి నాటికి పురోగతి లేకుంటే కాంట్రాక్టు రద్దు చేస్తామని కాంట్రాక్ట్ సంస్థను హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉందని.. అలాంటప్పుడు పనుల్లో జాప్యం చేయడం తగదని తెలిపారు. అయితే బందరు పోర్టును ఈ సంవత్సరం అక్టోబర్ నాటికే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత సంవత్సరం తెలిపారు. అయితే నిర్మాణ పనులు అనుకున్నంత వేగవంతంగా సాగకపోవడంతో అది సాధ్యం కాలేదు. గతంలో చంద్రబాబు నాయుడు బందరు పోర్టు నిర్మాణం గురించి మాట్లాడుతూ.. బందరు పోర్టు నిర్మాణం పూర్తి అయ్యి.. కార్యకలాపాలు ప్రారంభిస్తే.. మచిలీపట్నం ఎంతో అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు రాజధాని అమరావతికి దగ్గరగా ఉండటం వల్ల అన్ని సదుపాయం కల్పిస్తామన్నారు. ఈపోర్టు ఏపీ, తెలంగాణలతో పాటు పలు రాష్ట్రాలకు ఉపయోగపడు తుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు కోసం ఏళ్ల పాటు ఉద్యమాలు నడిచాయని చంద్రబాబు గుర్తు చేశారు. వీటన్నింటిని గుర్తించి తాను పోర్టు ప్రారంభిస్తే.. ఆ తర్వాత వచ్చిన పాలకులు.. విధానాలు మార్చి దీన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు తేస్తామని చెప్పుకొచ్చారు. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని తెలిపారు.



# హైదరాబాద్ నగరంలో
# భయంకరమైన వర్షం..



హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో భయంకరమైన వర్షం కురిసింది. ఆదివారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి నగరం అతలాకుతలమైంది. నగరంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. పలు చోట్ల భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. షేక్‌పేట, మణికొండ, నార్సింగి, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, రాయ్‌దుర్గ్, టోలీచౌకీ, మెహిదీపట్నం, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, నాంపల్లి, అబిడ్స్, గోషామహల్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, సనత్‌నగర్, మాదాపూర్, హైటెక్‌సిటీ, బేగంపేట్, సికింద్రాబాద్, తార్నాక, రాంనగర్, నాచారం, అంబర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, సంతోష్ నగర్, చార్మినార్, ఉప్పుగూడ, జియగూడతో పాటు తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టిందిరాత్రి 8 గంటల వరకు అందించిన సమాచారం మేరకు మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో 5.53 సె.మీ., నేరెడ్‌మెట్‌లో 5, బండ్లగూడలో 4.75, మల్లాపూర్‌లో 4.2, నాచారంలో 4.13, ఉప్పల్ చిలుకానగర్‌లో 3.85 సె.మీ. వర్షపాతం నమోదైంది.

# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..



ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణాూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్పరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..















శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవ డానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడ తాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్నైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది





చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.

పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.

# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయొద్దు









ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు.


ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.

అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.

ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.

# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..









కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించదు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం.

పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి.

బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహన కొనుగోలుదారులకు శుభవార్త వినిపించింది. విద్యుత్ వాహనాలు (ఎలక్ట్రిక్ వాహనాలు) కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి పూర్తి పన్ను రాయితీ అందిస్తోంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 అమల్లో ఉన్నంత కాలం విద్యుత్ వాహనాలకు రోడ్ ట్యాక్స్ మినహాయింపు వర్తిస్తుందని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే హైబ్రిడ్ నాలుగు చక్రాల వాహనాలకు మాత్రం ఈ నిర్ణయం వర్తించదని ఏపీ రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలో ఎలక్ట్రికల్ వాహనాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి పన్ను రాయితీ కల్పిస్తున్నారు. ఈ మేరకు రోడ్ ట్యాక్స్ రాయితీ ఇస్తున్నట్లు ఏపీ రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. 2024 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన అనంతరం టీడీపీ కూటమి సర్కారు అనేక పాలసీలు తీసుకువచ్చింది. క్రీడా పాలసీ, నూతన ఇసుక పాలసీ, లిక్కర్ పాలసీ ఇలా అనేక విధానాలను అమల్లోకి తెచ్చారు. సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చింది. ఈ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ అమలులో ఉన్నంత కాలం ఎలక్ట్రిక్ వాహనాలను మోటారు వాహన పన్ను మినహాయింపు ఉంటుందని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అయితే పూర్తిగా ఎలక్ట్రిక్ ఇంజిన్లు ఉన్న వాహనాలకు మాత్రమే పన్ను రాయితీ ఉంటుందని.. హైబ్రిడ్ నాలుగు చక్రాల వాహనాలకు మాత్రం వర్తించదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. మరోవైపు పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధన వనరుల వాడకం ద్వారా వాతావరణ కాలుష్యంతో పాటుగా ఇంధనాల కొరత తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. అలాగే ప్రజలను పర్యావరణ అనుకూలమైన జీవన విధానానికి మారాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసే వారికి రాయితీలు అందిస్తున్నారు. ఈ రాయితీల ద్వారా ఈవీల వాడకం పెరుగుతుందని.. దీంతో కర్బన ఉద్గారాల తగ్గుదలతో పాటు ప్రజలకు ఆర్థికంగా కూడా కలిసొస్తుందని భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రజా రవాణా వ్యవస్థలోనూ ఎలక్ట్రిక్ వాహనాల వాడకంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తోంది.ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపడుతోంది.

# ప్రధాని మోదీ యూట్యూబ్ ఆదాయం ఎంతో తెలుసా..



సోషల్ మీడియాలో ప్రధాని మోదీకి ఉండే ఫాలోయింగ్ చూస్తే మైండ్ బ్లాంక్ అవుతుంది. కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు, ఫాలోవర్లు కలిగి ఉన్న ప్రపంచ దేశాల అధినేతల్లో మోదీ ముందువరుసలో ఉంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే తాజాగా ప్రధాని మోదీకి యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎంత ఆదాయం వస్తుందో తెలుసా. అది తెలిస్తే అన్ని కోట్లు వస్తుందా అని మీరు నోరెళ్లబెట్టడం ఖాయం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రాజకీయాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా ప్రధాని మోదీ ఎన్నో రికార్డులను కొల్లగొట్టారు. ఇక ఆయనకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోవర్ల సంఖ్య కోట్లల్లో ఉంటుంది. ప్రధాని ఏదైనా పోస్ట్ పెట్టారంటే చాలు.. అది కోట్లల్లో లైక్‌లు, షేర్లు, కామెంట్లతో వైరల్ అవుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అత్యధిక మంది ఫాలోవర్లు కలిగి ఉన్న రాజకీయ నేతగా ఆయన ముందువరుసలో ఉంటారు. ఇక యూట్యూబ్‌లో ప్రధాని మోదీ ఛానల్‌కు ఎంతమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.. వారి వల్ల ఎంత ఆదాయం వస్తుందో తెలిస్తే షాక్ అవుతారు.

ప్రధాని మోదీకి ఫేస్‌బుక్, ట్విటర్, సహా వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో అకౌంట్లు ఉన్నాయి. అదేవిధంగా ప్రధానమంత్రికి నరేంద్ర మోదీ అనే అధికారిక యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. ఈ ఛానల్ 2007 అక్టోబర్ 26వ తేదీన ప్రారంభించారు. ప్రధాని చేపట్టే అన్ని ప్రాజెక్టు ప్రారంభోత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రధాని మోదీ ఇంటర్వ్యూలతోపాటు ఆయనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఈ ఛానల్‌లో ప్రసారం చేస్తూ ఉంటారు. అయితే ప్రధాని మోదీ ట్యూబ్ ఛానల్‌కు 26.5 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.

ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 20 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్స్ ఉన్న ఏకైక రాజకీయ నేతగా నరేంద్ర మోదీ తొలి స్థానంలో నిలిచారు. అంతేకాకుండా వ్యూస్, లైక్స్ ద్వారా ఈ నరేంద్ర మోదీ ఛానల్ ప్రతినెలా భారీగా ఆదాయాన్ని సంపాదిస్తోంది. ఒక %జఱఅ×ఱ% విడుదల చేసిన ఒక రిపోర్ట్ ప్రకారం నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ నెలకు 1.89 లక్షల డాలర్ల నుంచి 5.67 లక్షల డాలర్ల మధ్య ఉంటుందని తేలింది. అంటే మన భారత కరెన్సీలో అక్షరాలా రూ.1.62 కోట్ల నుంచి.. రూ.4.88 కోట్లను నెలకు ఆర్జిస్తున్నారు. ఇక నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ ఇప్పటివరకు 29,272 వీడియోలను అప్‌లోడ్ చేసింది. వాటికి మొత్తంగా 636 కోట్ల వ్యూస్ వచ్చాయి.

ఇక ఈ నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేసిన చాలా వీడియోలు 40 వేల వ్యూస్ దాటుతున్నాయి. సబ్‌స్క్రైబర్ల సంఖ్య కూడా భారీగానే పెరుగుతోంది. అత్యధిక వ్యూస్ కారణంగా నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ భారీ మొత్తంలో ఆదాయాన్ని సంపాదిస్తోంది. ఈ ఛానల్‌లో ప్రతి వారం సగటున 19 వీడియోలు అప్‌లోడ్ అవుతున్నాయి. మరోవైపు.. నరేంద్ర మోదీకి ఫేస్‌బుక్‌లో 48 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉండగా.. ఇన్‌స్టాగ్రామ్ లో 82.7 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తర్వాత యూట్యూబ్ సబ్‌స్క్రైబర్స్ పరంగా బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనార్ రెండో స్థానంలో ఉన్నారు. జైర్ బోల్సోనార్‌కు 6.4 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉండగా.. మోదీ సబ్‌స్క్రైబర్స్‌తో పోల్చితే ఈ సంఖ్య 4వ వంతు మాత్రమే ఉండటం గమనార్హం.

# పోస్టాఫీస్ అద్భుత పథకం..

ఇందులో ఒకటి నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. ఇక్కడ కనీసం నెలకు రూ. 100 పెట్టుబడితో చేరొచ్చు. గరిష్ట పరిమితి లేదు. మీరు నెలకు రూ. 5 వేలు లేదా రూ. 10 వేలు ఆదా చేయాలనుకుంటున్నారా.? మీరు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పోస్టాఫీస్ పథకాల్లో నెలకు ఇంత మొత్తం ఇన్వెస్ట్ చేయడం ద్వారా మెచ్యూరిటీకి లక్షల్లో రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడ చిన్న మొత్తాల్లో డబ్బులు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీగా రిటర్న్స్ పొందొచ్చు. పోస్టాఫీసు పథకాలు చాలానే ఉన్నప్పటికీ.. అన్నీ వేటికవే ప్రత్యేకతల్ని కలిగి ఉంటాయి. మహిళల కోసం, ఆడపిల్లల కోసం, ఉద్యోగుల కోసం, సీనియర్ సిటిజెన్ల కోసం ఇలా చాలానే పథకాలు ఉన్నాయి. ఇదే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. దీంట్లో ప్రస్తుతం జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉంది. కనీసం రూ. 100 నుంచి ఇందులో పెట్టుబడులు పెట్టొచ్చు. గరిష్ట పరిమితి ఏం లేదు. సింగిల్‌గా లేదా జాయింట్‌గా ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంది. మైనర్ పేరిట గార్డియెన్ అకౌంట్ తెరవొచ్చు. పదేళ్లు పైబడిన వారు సొంతంగా అకౌంట్ తెరవొ చ్చు. ఎన్ని అకౌంట్లు అయినా ఓపెన్ చేయొచ్చు.అయితే ఇక్కడ పెట్టుబడులపై లోన్ కూడా తీసుకోవచ్చు. అకౌంట్ తెరిచిన మూడేళ్ల తర్వాత ముందస్తుగా అకౌంట్ ఉపసంహరించు కోవచ్చు. ఇక మెచ్యూరిటీ పీరియడ్ ఐదేళ్లుగా ఉంది. అకౌంట్ మెచ్యూరిటీ తర్వాత మరో ఐదేళ్లు పొడిగించు కునే అవకాశం ఉంది. అంటే మొత్తం పది సంవత్సరాలు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఉదాహరణకు మనం ఇందులో నెలకు రూ. 5 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తే.. 6.7 శాతం వడ్డీ రేటు ప్రకారం.. ఐదేళ్లకు మీ పెట్టుబడి రూ. 3 లక్షలు కాగా.. వడ్డీ రూపంలో రూ. 56,830 వస్తుంది. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే అప్పుడు చేతికి రూ. 8,54,272 వస్తుంది. ఇక్కడ వడ్డీతోనే రూ. 2.54 లక్షలు అందుకోవచ్చు. నెలకు 5 వేలు అంటే.. రోజుకు రూ. 166 చొప్పున ఆదా చేస్తే సరిపోతుంది. ఇదే నెలకు రూ. 10 వేలతో చూస్తే.. ఐదేళ్లకు వడ్డీతోనే రూ. 1.13 లక్షలు అందుకోవచ్చు. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే ఇక్కడ రూ. 5 లక్షలకుపైగా వడ్డీ పొందొచ్చు.

# సామాన్యులకు బంపరాఫర్..

ఇంకా దేశంలో క్రమానుగత పెట్టుబడుల్ని మరింత ప్రోత్సహించే దిశగా.. సామాన్య ప్రజలకు అందుబాటులో ఈ పథకాల్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి తెలిపారు. రూ. 250 సిప్ తేనున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దీంట్లో కనీసం రూ. 500 తో సిప్ చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటికీ రూ. 500 అంటే చాలా మందికి, చిన్న చిన్న పనులు చేసుకునే వారికి కష్టంగానే ఉంటుంది. అందుకే ఈ సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను మరింత ప్రోత్సహించేందుకు.. సామాన్య ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి చెప్పారు. ఇందుకోసం త్వరలోనే రూ. 250 సిప్ చేసే వీలు కలుగుతుందని .. వీలైనంత త్వరలోనే దీనిని తీసుకొస్తామని ఆమె గతంలో చెప్పగా మరోసారి పునరుద్ఘాటించారు. అతిత్వరలోనే రూ. 250 సిప్ ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. తక్కువ సిప్‌తో కూడా లాంగ్ రన్‌లో ఎక్కువ రాబడి అందుకునే అవకాశం ఉంటుంది. ఇంకా చిన్న, మధ్య స్థాయి కంపెనీల బోర్డు ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చే సమయం తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు మాధవి పురి.ఇష్యూలకు అనుమతులు ఇచ్చేందుకు సెబీకి 3 నెలల సమయం పడుతుం దని.. టెక్ టూల్స్‌ను మరింత వినియోగించి సమయం తగ్గిస్తామని శుక్రవారం రోజు సెబీకి చెందిన నిర్వహించిన సదస్సులో ఆమె వెల్లడించారు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ సంస్థల కొత్త ఆఫర్లకు కూడా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాక్ మార్కెట్స్ రూ. 14.27 లక్షల కోట్ల మేర సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సమీకరించిన రూ .11.8 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 21 శాతం ఎక్కువని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 నెలల్లో మొత్తం మీద రూ. 10.7 లక్షల కోట్ల వరకు సంస్థలు సమీకరించాయని.. జనవరి- మార్చితో కలిపి రూ. 14.27 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారామె. ఇటీవలి కాలంలో మ్యూచువల్ ఫండ్లలో చాలా మంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. కనీసం రూ. 500 సిప్ చేసే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇలా పెట్టుబడులు పెట్టినా కూడా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందుకునేందుకు అవకాశం ఉంది. ఇక్కడ ప్రధానంగా కాంపౌండింగ్ ఎఫెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది.

# నేటి నుంచే అయోధ్య రామమందిర వార్షికోత్సవాలు..



హిందువుల ఏళ్ల నాటి కలను నెరవేరుస్తూ నిర్మితమైన అయోధ్య రామమందిరం వార్షిక ఉత్సవాలకు ముస్తాబైంది. అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరిగి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా నేటి నుంచి మొదటి వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా ఒక ఆసక్తికర పోస్ట్ చేశారు. 3 రోజుల పాటు అయోధ్య ఉత్సవాలు జరగనున్నాయి.

500 ఏళ్ల తర్వాత ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో దివ్య భవ్యమైన రామ మందిరం నిర్మాణం జరుపుకుంది. అయోధ్యలో బాల రాముడిని ప్రతిష్ఠించి ఏడాది పూర్తి కాగా.. ఇప్పుడు తొలి ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొలి వార్షికోత్సవం సందర్భంగా అయోధ్యలో నిర్వహించే వేడుకల కోసం ఆలయ ట్రస్ట్, అయోధ్య జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇక ఈ వేడుకలు 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే గతేడాది జనవరి 22వ తేదీన అయోధ్య ప్రారంభోత్సవం జరగ్గా ఈసారి మాత్రం జనవరి 11వ తేదీన ప్రారంభించారు. అయితే సంప్రదాయ హిందూ క్యాలెండర్ ఆధారంగా తిథి రోజున నిర్వహిస్తున్నారు. అయోధ్యలో జరుగుతున్న మొట్టమొదటి వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలోనే శనివారం ప్రారంభం అయిన ఉత్సవాలు ఈనెల 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ట్విటర్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్యలో శ్రీ రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవం సందర్భంగా దేశ పౌరులందరికీ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. శతాబ్దాల త్యాగం, తపస్సు, పోరాటం ద్వారా నిర్మించిన ఈ అయోధ్య రామాలయం భారత సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వమని తెలిపారు. ఈ దివ్యమైన, అద్భుతమైన బాలరాముడి ఆలయం వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసుకోవడంలో ప్రధాన ప్రేరణగా పనిచేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని ట్వీట్ చేశారు.

ఇక అయోధ్య రామమందిరం తొలి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకల కోసం ఇప్పటికే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్.. జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేశాయి. ఇక శనివారం ప్రారంభం అయిన ఉత్సవాల్లో.. మొదట బాల రాముడికి పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. ఆ తర్వాత కార్యక్రమాలు ప్రారంభించారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ఉత్సవాలను ప్రారంభించనున్నారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. బాల రాముడి కోసం ఢిల్లీకి చెందిన డిజైనర్ల బృందం బంగారం, వెండి నూలు పోగులతో ప్రత్యేక పీతాంబరాలను తయారు చేసింది.

హిందువుల పండుగలు.. ఆచార వ్యవహారాలు సంప్రదాయ హిందూ క్యాలెండర్ ఆధారంగానే జరుగుతాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్పష్టం చేసింది. కూర్మ ద్వాదశి అని కూడా పిలిచే పుష్య మాసంలోని.. శుక్ల పక్ష ద్వాదశి నాడు(2024 జనవరి 22) అయోధ్య బాలరాముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠ జరిగింది. విష్ణుమూర్తి పది అవతారాల్లో రెండోదైన కూర్మావతారాన్ని ధరించిన రోజు అదే కావడం గమనార్హం. క్షీర సాగర మథనం సమయంలో కూర్మావతారంలో మందర పర్వతాన్ని మోసిన సందర్భం కూడా. రాముడు కూడా విష్ణు అవతారమే కాబట్టి ఆ రోజును ఆయనకు కూడా శుభదినంగా పరిగణించారు. 2025 హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది కూర్మద్వాదశి జనవరి 11వ తేదీన వచ్చింది.

# తక్కువ ఖర్చుతో ప్రయాణం..

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. అమృత్ భారత్ రైళ్లు గురించి కీలక అప్‌డేట్ వెల్లడించారు. త్వరలోనే 50 అమృత్ భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తాజాగా చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని సందర్శించిన కేంద్రమంత్రి.. అక్కడ తయారు అవుతున్న అమృత్ భారత్ రైళ్లతోపాటు వందే భారత్ 2.0 స్లీపర్ రైళ్ల తయారీని పరిశీలించారు. ఈ క్రమంలోనే కవచ్ వ్యవస్థ విస్తరణపైనా స్పందించారు.

వచ్చే 2 ఏళ్లలో దేశంలో మరో 50 అమృత్ భారత్ రైళ్లను తయారు చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అయితే ఇప్పటికే అమృత్ భారత్ రైళ్లను గతేడాది ప్రారంభించగా.. వాటికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలోనే అమృత్ భారత్ వెర్షన్ 2.0 రైళ్లను తయారు చేస్తోంది. ఈ క్రమంలోనే అమృత్ భారత్ వెర్షన్ 2.0 లో కొత్తగా 12 రకాల మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు.

అమృత్ భారత్ వెర్షన్ 2.0లో కొత్తగా 12 రకాల ఫీచర్లను అదనంగా తీసుకువచ్చినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. సెమీ ఆటోమేటిక్ కప్లెట్స్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ ఫీచర్, మాడ్యులర్ టాయిలెట్స్, ఎమర్జెన్సీ బ్రేక్ సిస్టమ్‌లను జోడించారు. అంతేకాకుండా వందే భారత్ రైళ్లలో లాగే నిత్యం వెలిగే లైట్లు, ఛార్జింగ్ పోర్టులతో పాటు బెర్తుల డిజైన్ కూడా మార్చినట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. ప్యాంట్రీ కారును సమూలంగా మార్చినట్లు పేర్కొన్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాల లక్ష్యంగా ఈ అమృత్ భారత్ 2.0 రైళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో దూర ప్రాంతాలకు వెళ్లే వారికి మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని అందించడమే తమ లక్ష్యమని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. అమృత్ భారత్ రైళ్లలో చేపడుతున్న మార్పుల గురించి ట్విటర్‌లో ఒక పోస్ట్ చేశారు.



2.0 రైళ్లను తయారు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులోని చెన్నైలో ఉన్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ తయారు అవుతున్న అమృత్ భారత్ రైళ్లతోపాటు వందే భారత్ స్లీపర్ రైళ్లను పరిశీలించారు. ఈ క్రమంలోనే అశ్వినీ వైష్ణవ్, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావుతో కలిసి శుక్రవారం కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. రాబోయే రెండేళ్లలో చెన్నైలోని కోచ్ ఫ్యాక్టరీలో 50 అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

ఇక గతేడాది జనవరిలో అమృత్ భారత్ వెర్షన్ 1.0ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించినట్లు రైల్వే శాఖ మంత్రి తెలిపారు. వాటికి గతేడాది రైలు ప్రయాణికుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలోనే అమృత్ భారత్

**అమృత్ భారత్ 2.0 రైళ్లను తయారు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడు లోని చెన్నైలో ఉన్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ తయారు అవుతున్న అమృత్ భారత్ రైళ్లతోపాటు వందే భారత్ స్లీపర్ రైళ్లను పరిశీలించారు. ఈ క్రమంలోనే అశ్వినీ వైష్ణవ్, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావుతో కలిసి శు క్రవారం కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. రాబోయే రెండేళ్లలో చెన్నైలోని కోచ్ ఫ్యాక్టరీలో 50 అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.**

# మెలోడీ మీమ్స్‌పై ప్రధాని ఏం చెప్పారంటే?



సోషల్ మీడియాలో ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య మీమ్స్ మనం తరచూ చూస్తూనే ఉన్నాం. అయితే సోషల్ మీడియాలో మెలోడీ పేరుతో మోదీ-మెలోనీ మీమ్స్ వైరల్ అవుతుండటంతో తాజాగా ప్రధాని మోదీని పాడ్‌కాస్ట్‌లో అడగ్గా.. దానిపై స్పందించారు. ఇంతకీ మెలోనీ గురించి ఏం ప్రశ్న అడిగారు. దానికి ఆయన ఏం సమాధానం ఇచ్చారు. మెలోడీ మీమ్స్‌పై మోదీ చెప్పిన విషయాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. జిరోదా కో ఫౌండర్ నిఖిల్ కామత్ నిర్వహించిన పీపుల్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ.. తన బాల్యం నుంచి ఇప్పటివరకు జరిగిన సంఘటనలను ప్రస్తావించారు. రాజకీయంగా ఎదిగిన తీరు.. తన జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను ఇందులో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈ పాడ్‌కాస్ట్ ఫుల్ ఇంటర్వ్యూ విడుదల కాగా.. అందులో అనేక అంశాలపై నిఖిల్ కామత్ ప్రశ్నించగా.. వాటికి ప్రధాని మోదీ సమాధానాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ స్నేహంపై.. మెలోడీ పేరుతో వైరల్ అయ్యే మీమ్స్ గురించి నిఖిల్ కామత్ పరోక్షంగా ప్రస్తావించారు. వాటికి ప్రధాని మోదీ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు.

ఈ విషయంపై నిఖిల్ కామత్ తెలివిగా అడిగిన ప్రశ్నలకు ప్రధాని మోదీ అంతకుమించిన తెలివితో సమాధానాలు ఇచ్చారు. తనకు ఇష్టమైన ఆహారం పిజ్జా అని.. ఆ పిజ్జా అనేది ఇటలీ నుంచి వచ్చిందని నిఖిల్ కామత్ అన్నారు. అయితే మీకు ఇటలీ గురించి చాలా తెలుసు అని ప్రజలు అంటున్నారని ప్రధాని మోదీని అడిగారు. అయితే ఇటలీ గురించి ఏదైనా చెప్పాలనుకుంటున్నారా.. అని నవ్వుతూ అడిగారు. అయితే మీరు ఈ మెలోడీ మీమ్స్ చూడలేదా అని ప్రధాని మోదీని అడగ్గా.. ఆయన సమాధానం ఇచ్చారు. తాను అలాంటి మీమ్స్ చూడలేదని.. అలాంటివి జరుగుతూనే ఉంటాయని.. అందులో పడి తాను తన విలువైన సమయాన్ని వృథా చేసుకోలేను అని ప్రధాని మోదీ సమాధానం ఇచ్చారు.

ఇక ఆ తర్వాత ఈ చర్చను ప్రధాని మోదీ ఆహారం గురించి మళ్లించారు. తాను అంత భోజనప్రియుడిని కాదని.. అందుకే తనకు ఏం వడ్డించినా.. అది ఏ దేశంలో అయినా తాను భోజనాన్ని ఆస్వాదిస్తానని ప్రధాని పేర్కొన్నారు. తనను రెస్టారెంట్‌కు తీసుకువెళ్లి మెనూ ఇచ్చి.. అందులో ఏ ఐటెం ఎంచుకోవాలని అడిగితే.. తాను సెలెక్ట్ చేయలేకపోవడం తన దురదృష్టం అని నరేంద్ర మోదీ తెలిపారు. ఇక మీరు ఎప్పుడైనా రెస్టారెంట్‌కి వెళ్లారా.. అని నిఖిల్ కామత్ ప్రశ్నించగా.. తాను రెస్టారెంట్‌కు వెళ్లి చాలా సంవత్సరాలు అయిందని.. ఇప్పుడు వెళ్లడం లేదని ప్రధాని మోదీ వివరించారు.



# ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ

## జత కుదరిందంటూ మూవీ టాక్

జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు– సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు. ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ –టైటిల్ వినిపిస్తోంది. అయితే, –టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు– తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను–మాన్' సీక్వెల్ 'జై హను–మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం. సినిమా హిస్టరీ బుక్స్

కాంతార' ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.






# కూలీ ఓఎస్‌టి విడుదల

రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ. ఇటీ–వల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున విలన్ పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగుతో పాటు– తమిళం, మలయాళం కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా నుంచి పాటలతో పాటు– వీడియోలను ఒక్కొక్కటిగా యూట్యూబ్ వేదికగా వదులుతున్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ విడుదల చేశారు.

# మిరాయ్.. మహాబలుడు కాపీయా

## తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ. 28.4 కోట్లు–, మూడో రోజు రూ. 81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ. 100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు. అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీ–÷–వట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్'

ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా

రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ. 400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా టీ–÷–వట్ చేశారు.






టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజీ'. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కల్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు– మిగతా ప్రధాన నటీ–నటు–లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు– సమాచారం. ఇక ఈ సినిమా

# పవన్ కళ్యాణ్ ఓజికి హైప్

## ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్

పాన్–ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎ÷–లాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ–మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ–రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.







# ఓజి విడుదలకు ముందే సెన్సేషన్

## ఆస్ట్రేలియా, అమెరికాలో భారీగా బుకింగ్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్–టైనర్ ఓజిపై క్రేజు రోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. టీజర్, గ్లింప్స్, పోస్టర్లు, పాటలు అంటూ వచ్చిన ప్రతి అప్డేట్‌కి భారీ రెస్పాన్స్ రావడం చూస్తుంటే, ఈ సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్‌లో ఉందో స్పష్టమవుతోంది. తెలుగులోనే కాకుండా, విదేశాల్లోనూ క్షఏ ఫీవర్ జోరుగా నడుస్తోంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ మెల్‌బోర్న్ థియేటర్‌లో టికెట్లు– నిమిషాల్లోనే సేల్ కావడం సినిమాపై భారీ అంచనాలను స్పష్టం చేస్తోంది. డిమాండ్ పెరగడంతో థియేటర్ యాజమాన్యం అదనపు షోలు ఎ÷–లాన్ చేస్తోంది. ఓ తెలుగు సినిమా అంత త్వరగా విదేశాల్లో టికెట్లు– అమ్ముడవడం చాలా అరుదైన విషయమే. అమెరికాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అక్కడి తెలుగు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో ఓ రేంజ్‌లో వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. ఇండియాలోనూ సినిమాపై మాస్ లెవెల్‌లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోకి భారీ రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. తాజా

సమాచారం మేరకు –ట్రైలర్‌ను సెప్టెంబర్ 18 లేదా 20న విడుదల చేయనున్నారు. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం ట్రైలర్ కట్ మీద పూర్తి ఫోకస్ పెడుతున్నాడట. ఈ మూవీని అత్యాధునిక –టె–క్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. –ట్రైలర్ నుంచి థియేటర్ రిలీజ్ వరకూ ప్రమోషనల్ స్ట్రాటజీ అంతా పక్కా ప్లాన్‌తో చేస్తున్నారు. సెప్టెంబర్ 25 వరల్డ్‌వైడ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. దసరా సీజన్‌ను టార్గెట్ చేస్తూ రిలీజ్ చేయడం, సినిమాకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ దసరాకి బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,